*భయం ప్రతిరూపాలే ప్రేమ అయినా, ద్వేషమైనా అంటారు. ఆధిక్యం పోతుందేమో అన్నభయం గొప్పది. కొత్త పెళ్ళికొడుకు మనస్తత్వం అతిసున్నితమైనది. పోటీ ఊహామాత్రంగా అయినా సహించలేని దీను. భయంకర పరిణామానికి దారితీయడంలో ఆశ్చర్యం ఏముంది ?*

పార్వతీశం హైదరాబాద్ చేరుకొన్నాడు. నాంపల్లి స్టేషన్ నుంచి 'టాక్సీ'ని హిమయత్ నగర్‌కు మాట్లాడుకొన్నాడు. ప్రసాద్ ఇచ్చిన అడ్రస్ ప్రకారం ఓ బంగళా ముందు దిగాడు. ప్రసాదును ముందుగా కలుసుకొని తర్వాత తన హోల్డాల్, సూట్‌కేసు లోపలికి పట్టించుకెళ్దా మనుకున్నాడు. గేటు ఎడమ వైపు గోడలోని పలకమీద "వేంకటేశ్వర విల్లా" అనే పేరు చూచి సంతృప్తి పడ్డాడు. కుడివైపు చూచేసరికి 'ముఖీరాంమల్, కమిషన్ ఏజెంటు' అని బోర్డు కనబడి ఆశ్చర్య చకితుడయ్యాడు. కొత్తగా రంగు వేసిన ఆ బోర్డు చూచి ఇక లోపలికెళ్లి భోగట్టా చేయడం తనలాంటి చదువుకొన్న సంస్కారికి సభ్యత కాదనుకొన్నాడు పార్వతీశం.

"భగవంతుడా! నా కెలాటి గడ్డు రోజులు కలుగజేస్తున్నావు! నాలుగు నెలల క్రితమే అనుకోనట్టు విజయవాడ ప్లాట్‌ఫారం మీద ప్రసాద్ తటస్థపడి, తానిప్పుడు హైదరాబాద్‌లో పెద్ద పెట్టుబడితో ఇంజనీరింగ్ కంపెనీ స్థాపించి భారీ ఎత్తున వ్యాపారం కొనసాగిస్తున్నాననీ, బంగాళా ఒకటి కొన్నాననీ చెబుతూ తన ఇంటి అడ్రస్, కంపెనీ అడ్రసూ ఇచ్చాడు. తన స్వంత బంగళా

# అసూయా-ద్వేషాలు

## కాశీరాజు పురుషోత్తం



ఇప్పుడు మార్చాల్సిన అవసరం ప్రసాదు కెందుకు కలిగింది!''—పార్వతీశం మనస్సులో అనుకొన్నాడు.

లాగు జేబులోకి రుమాలుకోసం వెళ్లిన అతని చెయ్యి ఓ దళసరి కాగితానికి తగిలింది. దానిని రుమాలుతోబాటు లాగి చూడగా ఒక హోటల్ ఎడ్రస్ వివరించే కార్డు అది.

సికింద్రాబాద్ స్టేషన్‌లో, తనెక్కిన సెకండ్ క్లాస్ కంపార్టుమెంటులోకి ఒకతను వచ్చి, ఈ కార్డును తన చేతికందిస్తూ, తమ హోటల్ ఆధునిక పద్ధతులలో సమస్త సౌకర్యాలూ చేకూర్చి పెడుతుందనీ, ప్రతి గదిలోను హంగు లన్నిటికీ అదనంగా టెలిఫోను అమర్చామనీ, నాంపల్లి రైల్వేస్టేషనుకు సమీపంలో అదే స్టేషన్‌రోడ్‌లో తమ హోటల్ భవనం వెలసి ఉన్నదనీ వర్ణించి చెప్పాడు.

టాక్సీ దగ్గరికి తిరిగొచ్చి, 'ఆహోటల్‌కు తీసుకు పొమ్మని చెబుతూ, కారెక్కి కూర్చున్నాడు పార్వతీశం.

వేడినీళ్ల స్నానం ముగించుకొని, దుస్తులు మార్చుకొనేలాగా, గదిలోని బల్లమీదికి హాజరై వచ్చిన కాఫీ ఫలహారాల్ని సేవించాడు పార్వతీశం. మెత్తటి పరుపుమీద హాయిగా కొంతసేపు విశ్రమించాడు.

పది గంటలకు 'టాక్సీ'లో రాణీగంజ్‌కి ప్రయాణమయ్యాడు పార్వతీశం. ప్రసాదిచ్చిన కంపెనీ అడ్రస్‌ప్రకారం అక్కడికెళ్లి కనుక్కోగా ఆ కంపెనీ వాళ్లు వ్యాపారంలో బాగా దెబ్బతిని దివాలా తీసి, వాళ్లు నివసించే బంగళాను కూడ అమ్ముకొని, స్వగ్రామానికి మరలి పోయారని తెలుసుకున్న పార్వతీశం షాక్ తిని కుప్పకూలిపోయినట్టయ్యాడు.

''జీవితంలో ఒడుదుడుకులు ఒక్కొక్కరి పట్ల విభిన్న రీతుల్లో ఎలా పరిణమిస్తాయో నాకిప్పుడే తెలుస్తూ ఉంది. ప్రసాదూ, అతని కుటుంబం వారూ డబ్బు పుష్కలంగా ఉన్నప్పుడు చలాయించిన హోదాలు, అనుసరించిన ఆధునిక పద్ధతుల్ని ఇప్పుడు తప్పని సరిగా మార్చుకొని, పరిస్థితుల ప్రభావాలకు తల లొగ్గవలసిందేకదా! పాపం! ప్రసాద్ ఇప్పుడెలాంటి పరిస్థితులకు లోనయ్యాడో!''—ఈ ఊహలల్లిబిల్లిగా అల్లుకొని వికల మనస్కుడయ్యాడు పార్వతీశం.

పార్వతీశం పగలల్లా ఎలాగో హోటల్లోనే గడిపాడు. రాత్రి సినిమా కెళ్లి వచ్చాడు మనశ్శాంతికోసం. మరునాడు మనస్సేమీ పాలుపోక ప్రభుత్వం నడిపే టూరిస్టు బస్సులో హైదరాబాద్ నగరాన్ని, పరిసర ప్రాంతాల్ని తిరిగి చూచివచ్చాడు. మూడో రోజున నాగార్జునసాగర్ కెళ్లి వచ్చాడు. ఆ మర్నాడు పార్వతీశానికి తిరగాల్సిన చోటూ, చేయాల్సినపనీ లేకపోవటంతో అతని హృదయంలోని మానని గాయం బాధ రేగింది.

''ఉన్న ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను. ఉద్యోగం, సద్యోగం లేకుండా ఎన్నాళ్లిలా హోటల్లో బసచేస్తూ ఉండడం? ఊరికి వెళ్ళు దామంటే గౌరవ ప్రతిష్ఠలకోసం ఆచరించా లనుకొన్న పథకం దెబ్బతిని, కనబడ కూడదనుకొన్న వాళ్ల కంట పడటమవుతుందే! మార్గాంతర మేమిటి?''—తర్జన భర్జనలు పార్వతీశం హృదయంలో ఉయ్యాలలా ఊగిసలాడినాయ్.

ఆ సమయంలో 'పబ్లిక్ గార్డెన్సు' కెళ్లి, అక్కడి ప్రకృతిని పరిశీలిస్తూ, కొంతవరకు



తన మనఃక్లేశాన్ని ఉపశమింపచేసుకోవచ్చుననుకొన్నాడు.

ఉద్యానవనంలో ఓ మూల బెంచీ మీద కూర్చొన్న పార్వతీశానికి తానూహించిన దానికి భిన్నంగా తన ప్రస్తుత పరిస్థితులే కళ్ళెదుట నాట్యమాడుతున్నట్లు గోచరించి, గతస్మృతుల జ్ఞాపకాల పొరలుతెరలు తెరలుగా కదులుతున్నాయ్.

• • •

పార్వతీశం ఆగమనానికి శశి ఆతృతతో ఎదురుచూస్తూంది. ఆఫీసునుంచి వచ్చి, కుర్చీలో ఆసీనుడైన పార్వతీశం ముందర పొగలు గ్రక్కే కాఫీకప్పుతో ప్రత్యక్షమైంది శశి.

ఆప్యాయతతో కప్పు అందిస్తూ "ఏమండీ, కాఫీతోపాటుమీకో శుభవార్త తెచ్చా" నంటూ, తన జాకెట్‌లోంచి తన నాన్న గారు వ్రాసిన కవరు తీసిచ్చింది శశి.

ఆ కవరులోని ఉత్తరాన్ని తీసి చదువ నారంభించాడు పార్వతీశం.

# అసూయా-ద్వేషాలు

"చిరంజీవి పార్వతీశానికి అనేకాశీస్సులు.ఉభయ కుశలోపరి. ఇక్కడ అందరూ క్షేమం. నీవూ, చి. సౌ. శశి కులాసాగాఉన్నారని తలుస్తాను. క్రిందటి నెలలో మనం వెళ్ళి చూచివచ్చిన వరుడు చి. లలితకు స్థిర మయ్యాడు. మొన్న శనివారం రోజున వరుడూ, అతని తల్లి తండ్రులూ ఇక్కడె కొచ్చి ముహూర్తం నిశ్చయించుకొని వెళ్ళారు. ముందుగా తెలుప కుండా వాళ్ళు రావడం మూలాన మీకు తెలుపలేక పోయాను. ఈ శ్రావణ శుద్ధ దశమీ బుధవారంరోజున వివాహం స్థిరపరిచాము. అంటే ఇక పది హేను రోజులు కూడ లేవు. కావున, నీవువచ్చి చి. లలితపెళ్ళికి కావలసిన సకలమైన ఏర్పాట్లు చేయకోరినాను. సెలవుపెట్టి, చి. సౌ. శశిరేఖతో రేపే బయలుదేరి రావలసిందిగా కోరినాను. సమక్షంలో అన్నీ మాట్లాడుదాము. ఇంతే. అనేకాశీర్వాదములు.

వెంకట్రామయ్య."

"నేను చెప్పానుగా శశీ, ఈ సంబంధం స్థిర మవుతుందని? మధుమూర్తి తండ్రే కొస్త ఆశ గల మనిషిగా కనిపించారు. కట్న కానుకల విషయాలలో ఖచ్చితంగా మాట్లాడారు. మూర్తి మాత్రం ముభావంగా ఉండటం జరిగింది. అక్కడున్న ఒక్క రోజూ మూర్తి నాతో సరిగా మాట్లాడలేదు. తిరిగొచ్చేటప్పుడు, నాపై చురచుర చూపులు ప్రసరించాడు. మీ చెల్లాయి మీద మాత్రం చల్లని చూపు ప్రసాదించాడు. మనక్కావల్సిందదే!" అన్నాడు పార్వతీశం.

"మీలా త్యాగం చేయక, కట్నం పుచ్చుకొంటున్నాడని మూర్తితో మూతి బిగించుకొని, మీరు మాట్లాడటం మానేశారేమో! పైగా, అతనిపై నింద మోపుతున్నారు" నవ్వుతూ అంది శశి.

లలిత వివాహం శుభంగా జరిగిపోయింది. తన మరదలి పెళ్ళిలో పార్వతీశం తన శక్తి వంచన లేకుండా పాటుపడ్డాడు.


మర్నాడు మగపెళ్ళివారు, పెళ్ళి వారింటికి మరలి వచ్చారు.

పెళ్ళి సందర్భంలో వెంకట్రామయ్య పార్వతీశానికిచ్చిన ప్రాముఖ్యం, ప్రతి చిన్న విషయంలో వెంకట్రామయ్య అతన్ని చనువుతో సంప్రతించిన ఘట్టాలు చూచిన మధుమూర్తికి కళ్ళుకుట్టి, పార్వతీశంపై అసూయకు నాంది అయింది.

తన ఇంటికి వచ్చినపుడు పెళ్ళికావలసిన తన చెల్లెలు గిరిజతో మాట్లాడినప్పుడే పార్వతీశాన్ని శంకించిన మధుమూర్తి, పెళ్ళిలో పార్వతీశం, గిరిజ చనువుతో మాట్లాడుకోటం చూచినప్పుడు అతనిలో అసూయ ద్విగుణీకృతమైంది.

వెంకట్రామయ్య బంధువులతో ప్రసంగ వశాత్తూ పెళ్ళిలో తనకు సర్వవిధాలా సహాయపడిన పార్వతీశం గూర్చి ప్రశంసా వాక్యాలు పలికారు. పార్వతీశం వరకట్నంగా ఓ నయాపైసా కూడ తీసుకోలేదని అతనికి బ్రహ్మరథంపట్టారు వెంకట్రామయ్య. అక్కడున్న వారిలో కూర్చుని ఈమాటలు విన్న మధుమూర్తి ఎత్తి పొడుపుగా భావించాడు. అంతదాకా అతనిలో అణిగిఉన్న అసూయ ప్రజ్వరిల్లింది.

మధుమూర్తి తన తండ్రిని బస్స్టాండు దాకా దిగబెట్టటానికి బయలుదేరాడు. వియ్యంకుడు వెంకట్రామయ్య కూడా వారి వెంట వెళ్ళారు. తన తండ్రి ప్రయాణమై వెళ్ళేటప్పుడు బంధుమర్యాద రీత్యా గుమ్మం దగ్గరికి కూడా రాలేదని పార్వతీశంలో అహంకారం, నిర్లక్ష్యం నిండుగా ఉన్నాయని అపోహపడ్డాడు

మధుమూర్తి. నిజానికి అప్పట్లో అతని తలిదండ్రుల ప్రయాణం కోసం సన్నాహాలలో మునిగిపోయి ఉన్నాడు పార్వతీశం.

తన నాన్నగారెక్కిన బస్సు వెళ్లిన తర్వాత, మధుమూర్తి, తన జేబు చూచుకొన్నాడు. ఉదయం తను ఉంచిన వంద రూపాయల నోటు కనబడటం లేదు. సందర్భాన్ని సజావుగా ఉపయోగించుకొని, తన మామగారి మనస్సు విరిచి, పార్వతీశంపై పగతీర్చుకోవాలన్న వాంఛ రేకెత్తింది. కుయుక్తొకటి టక్కున ఆలోచన కొచ్చింది మధుమూర్తికి.

మామగారు చూచేలా ఆతురతతో జేబు తడువుకొని, వెతుక్కోసాగాడు మధుమూర్తి.

"ఏమిటి మూర్తీ! వెదుక్కొంటున్నావు?" అడిగాడు వెంకట్రామయ్య.

"వంద రూపాయల నోటండీ. మా నాన్న గారు ఉదయం మీ ఎదుటే ఇచ్చారు గదండీ! అది పోయింది. ఈ చొక్కా జేబులోనేఉంచాను. బయలుదేరే ముందు తొడుక్కొచ్చాను. నోటు పోతే పోయిందికానీ, మా గదిలో కొచ్చి అక్కడ తారట్లాడే పార్వతీశం గారిని మీరు కనుక్కొంటే..." లౌక్యంగా మాట మింగేశాడు మధుమూర్తి.

"అవేం మాటలు మూర్తీ! ఇలాంటి విషయాల్లో తొందర పడకూడదు నాయనా! వెళ్లి గదిలో వెదుకుదాం రా. తొందర్లో చొక్కా తొడుక్కొని బయలుదేరేటప్పుడు కింద పడిందేమో!" పార్వతీశాన్ని వెనకేసుకొచ్చినట్టు మాట్లాడారు వెంకట్రామయ్య.

వెంటనే మధుమూర్తి అందుకుని, "అయితే మీకతనిపై అంత నమ్మకముందన్న మాట! నోటు నేను పోగొట్టుకోలేదని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఇది జేబు కొట్టేయటం తప్ప" అన్నాడు కొంచెం కటువుగా.

"అది కాదు మూర్తీ. పెళ్లిళ్లలో వస్తువులూ, డబ్బూ ఇలా పోవటం సహజం. వీటన్నిటినీ బయటపెట్టి, పెళ్లికొచ్చిన వాళ్లను నిలదీసి అడగటం న్యాయం కాదు. పెళ్లి వారింటికిదొక అప్రతిష్ఠ. కళంకంగా కూడ పరిగణింపబడుతుంది. పోయిన ఆ వందా నేనిస్తాను" అన్నారు వెంకటరామయ్య.

"నా దగ్గర ఛార్జీలకు, ఖర్చుల కిక డబ్బుల్లేవనుకుంటున్నారేమో! డబ్బు చాలకపోస్తుందేమోనని మా నాన్న గారు ఆ వందా ఇచ్చి వెళ్లారు. మీ అల్లునిపై అంత నమ్మక ముండి, మీ రడగటానికి మొహమోట పడితే, నేనే అడుగుతాను" అన్నాడు మధు మూర్తి.

"ఆ పని చేయకు మూర్తీ. అవమానం పాలవుతాము."

"ఎవరికండీ అవమానం! మీ ప్రియమైన అల్లుడు అల్లరి పాలవుతాడనా?"—ఎత్తి పొడిచి నట్లన్నాడు మధుమూర్తి.

ఈ వాక్యం విన్న వెంకట్రామయ్య ఏమీ బదులుచెప్పలేక బస్‌స్టాండ్ నుంచి కదిలాడు.

వెంకట్రామయ్యా, మధుమూర్తీ ఇంట్లోకి రాగానే, పార్వతీశం తలిదండ్రులు, వియ్యంకుని తోనూ, మధుమూర్తితోనూ, "వెళ్లొస్తా" మని చెబుతూ బయలుదేరారు. పార్వతీశం వారి వెంట వెళ్లాడు.


ఉన్న బంధువులందరూ మధ్యాహ్నం భోజనానికి కూర్చున్నారు.

అప్పుడే పార్వతీశం బస్‌స్టాండ్ నుంచి తిరిగి వచ్చాడు.

రెండు మూడు రోజులుగా వేళకు సరిగా నిద్రా హారాలు లేక ముఖం మీద అలసట తాండవిస్తున్న పార్వతీశాన్ని, ఖాళీగా ఉన్న ఓ విస్తరి ముందు కూర్చోమని, శశి, పార్వతీశం అత్తగారు కూడా కోరారు. పార్వతీశం కూర్చోక తప్పింది కాదు.

కొత్త అల్లుడు మధుమూర్తీ, అతని తమ్ముడూ సరదాగా వడ్డనకు దిగటం చూచి వాళ్ల కలివిడిని మనస్సులో మెచ్చుకొన్నాడు పార్వతీశం.

మధుమూర్తి నెయ్యి వడ్డించినప్పుడు, తన దగ్గరికి వచ్చినట్టొచ్చి, మరో బంతికెళ్లి, తిరిగొచ్చి, తనను తప్పించి, వడ్డన చేయటం, మధుమూర్తి మరిచాడేమోనని అతన్ని పిలవకుండా సరిపెట్టుకున్నాడు పార్వతీశం. ఆమూర్తే కూర మారు వడ్డిస్తున్నప్పుడు, ప్రక్కనున్న అతనికి చేతినిండా తీసుకొని వడ్డించి, తనకు కూర ముక్కలు రెండే రెండు దులిపి వెళ్లడంతో పార్వతీశానికి ఆత్మాభిమానం దెబ్బతిని, అతనిలో ఓరిమి నశించి, తన అత్తగారిని కేకవేసి పిలిచి, "అత్తయ్యా, కూర కొంచెం పట్టుకురండి", అన్నాడు పార్వతీశం.




చిత్రం—మోహన్‌రామ్ (వెల్లూరు)

ఈ మాటలు విన్న మధుమూర్తి, గబగబా వచ్చి, కూరను పార్వతీశం విస్తరిలో విసురుగా గుమ్మరించాడు. పార్వతీశం విస్మయంతో, మధుమూర్తి కేసిచూస్తూ, "ఏమిటండీ, ఈ మర్యాద" అనడంతో "ఏ మర్యాద ఏడ్చిందిలే. పట్టపగలే జేబులు కొట్టేస్తున్నావ్" అని బదులిచ్చాడు మధుమూర్తి.

మధుమూర్తి మాటల్లోని పూర్వాపరాల్ని గ్రహించుకోలేని పార్వతీశం పొంగి పొరలివచ్చిన పౌరుషంతో క్షణంలో లేచి, "స్కౌండ్రల్. ఏమిట్రా ఆ వాగుడు?" అంటూ మధుమూర్తి చెంపకు చురుగ్గా లెంపకా యొకటిచ్చాడు. మూర్తి చేతిలోని కూర పళ్లెం ఎగిరి అవతల పడింది. ఒకరి మొహాలొకరు చూచుకొని, ఒకరిని చూచి మరొకరు భోజనాలు వదిలిపెట్టి, లేచేశారు భోజనాలకు కూర్చున్న వారంతా.

ఈ సందడి విన్న వెంకట్రామయ్య వంటింట్లోంచి ఒక్క పరుగున వచ్చారు. మధుమూర్తిపై మరోసారి చెయ్యెత్తబోతున్న పార్వతీశాన్ని వెనక్కు చేత్తో అవతలకు లాగి "చెయ్యి కడుక్కో. ఏమిటిది? అంత తొందర పనికిరాదు" అంటూ ఉండగా, మధుమూర్తి అందుకొని "ఇలాంటి వాణ్ణే మీరు నమ్మారు. అతని చేతికిచ్చిన డబ్బులోంచి, జేబులో కెంతపోయిందో!" అనటంతో, తోక త్రొక్కిన త్రాచు అయ్యాడు పార్వతీశం. పౌరుషం విజృంభించి, మధుమూర్తి మీదికి ఉరికి మళ్లీ కొట్టాడు.

"పార్వతీశం. నిన్నింతవరకు మర్యాద గలవాడ వనుకొన్నాను. నీ అసలు రంగు ఇప్పుడు బయట పడింది. మూర్తి సొమ్మును నీవు ముట్టుకోక పోతే, నీ కెందు కింత ఆగ్రహం? సంగతీ, సందర్భమూ తెలుసుకోకుండా, బంధువులు నలుగురి

మధ్యా అతన్ని అనవసరంగా చేయిచేసుకొని, మా మర్యాద మంట గలుపుతావా?'' అంటూ, పార్వతీశాన్ని ప్రక్కకు బలంగా నెట్టాడు వెంకట్రామయ్య.

ఎంగిలి విస్తళ్ల మధ్య కోలాహలం చెలరేగింది.

మామగారి మాటలు శరాఘాతంలా తగిలాయి పార్వతీశానికి. అతని నయనాలు అశ్రుసిక్తాలయినాయి. అవమాన భారంతో అతని తల తిరిగిపోతూంది. ఎదురుగా కనబడే మామగారూ, తోటి అల్లుడూ, కొయ్యబొమ్మలా చూస్తూ నించున్న తన భార్యా అతివేగంగా అతని చుట్టూ పరిభ్రమించసాగారు. వికటంగా నవ్వుతున్న తనతోటి అల్లుడు, వికటాట్టహాసం చేస్తున్న తన మామగారు తన తల మీద సమ్మెట్లతో మోదుతున్న అనుభూతిని పొందాడు పార్వతీశం.

పార్వతీశం ఈ ప్రపంచంలోకి రావటానికి క్షణం పట్టలేదు. తాను తొందరపడినట్టు

# అసూయా-ద్వేషాలు

గ్రహించుకున్నాడు. ఆపరిస్థితిలో ఆ వాతావరణం నుంచి తప్పుకోవటమే ఉత్తమ మార్గమనుకొన్నాడు. పైన వేసుకున్న తువ్వాల్ని దులిపి, "నా చేతి కిచ్చిన డబ్బులోంచి పెట్టిన ఖర్చులకు వ్రాసిన లెక్క, మిగతా డబ్బూ శశి పెట్టిలో ఉన్నాయ్. తాళంచెవి కూడా దానిదగ్గరేఉంది'' అని చెబుతూ, అవమాన భారంతో తల పైకెత్తలేక ఒంటిమీదున్న బనీనుతో ఇంటినుంచి చరచరా వచ్చేశాడు పార్వతీశం.

తన చెల్లెలి పెళ్లి నిర్విఘ్నంగా జరిగి, ఇల్లంతా సంతోష పారావారంలో తేలియాడుతూంటే హఠాత్తుగా సంఘటిల్లిన ఈ ఘటన చూచి, నిర్ఘాంతపోయి, స్తంభీభూతురాలైన శశి భర్త నిష్క్రమణను చూచి, నోరెత్తటానికైనా తోచక, అలాగే నిల్చుండి పోయింది.

"ఎంత అవమానం! మూర్తి సొమ్ము పోవటమేమిటి? దొంగతనం తనపై మోపబడింది!''—అగమ్య గోచరమైన ఆలోచనలతో ఊరికి చివరనున్న మామిడితోపు చేరుకున్నాడు పార్వతీశం.

"పెళ్లి కార్యభారాన్ని నమ్మకంతో నాపై ఉంచారు మామగారు! నామీద అపోహ ఎలా కలిగింది! అంత కఠినంగా మాట్లాడారు! ఒక వేళ ఆయన పొరబాటుపడుంటే, ఆయన అపార్థాన్ని తొలగించాల్సిన బాధ్యత శశిపై ఉంది. నా సుఖదుఃఖాలలో సమభాగిని, నా జీవిత పథంలో సహచారిణి అయిన శశి, మూర్తి డబ్బుపోవడం గూర్చి ముందుగా నా చెవిలో పడవేయకపోవటం శోచనీయం. రంగంలో కొచ్చిన తర్వాత కూడా నంగనాచిలా తనేమీ ఎరగనట్టు, నా ఎదుట నిల్చుంది. అవమానభారంతో క్రుంగిపోతూంటే, దానికి చీమకుట్టినట్టుతోచలా! ఛీ! కృతఘ్నురాలు. నేనిక కలిసికాపురం చేయుటంకల్ల!'' పార్వతీశం హృదయావేదన పెల్లుబికి, శశిమీద చెప్పలేని కసి ఏర్పడింది. ఆ కసే శశిపై ప్రతీకార వాంఛగా మారింది.

సూర్యాస్తమానం తర్వాత, తోట నుంచి కదిలాడు పార్వతీశం. ఆకలితో ఆరుమైళ్లు నడిచి బస్తీ చేరుకొన్నాడు. అక్కడ తనెరిగిన స్నేహితుని దగ్గర ఓ చొక్కా, డబ్బూ తీసుకొని తన ఊరు చేరుకున్నాడు పార్వతీశం.

రాత్రి హఠాత్తుగా వచ్చిన పార్వతీశాన్ని చూచి భయాందోళనలను వెలిబుచ్చారు అతని తల్లితండ్రులు.

పార్వతీశం తలిదండ్రులకు తన మామగారింట్లో జరిగిన అవమానం గూర్చి విపులంగా వివరించాడు. తొందరపాటుతో తనతోటి అల్లుణ్ణి కొట్టినదీ చెప్పాడు దాపరికం లేకుండా.

"మేమిలా వచ్చేయగానే ఇంతరాద్ధాంతం జరిగిందన్న మాట! ముందు, వెనుకలు తెలియని నీకు మూర్తి ప్రవర్తనతో ఉద్రేకం కలగటం, పౌరుషంతో నీవతన్ని కొట్టటం నీలో దోషమేమీ లే'' దంటూ ఊరడించారు పార్వతీశం తండ్రి.

"నాన్నా, కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్టు, వాళ్లు చేసిన అవమానానికి, ఎదురు దెబ్బగా మనం ఒక మార్గం అనుసరించాలి'' అంటూ తను వేసిన పథకాన్ని ఉద్వేగంతో చెప్పాడు పార్వతీశం.

పార్వతీశం తండ్రి అన్నీ విన్న తర్వాత "నీ ఇష్టప్రకారమే కానియ్యి నాయనా. నీ మామగారిచ్చిన కర్ర సామగ్రి, పాత్ర సామానులన్నీ రేపే ప్యాసింజరులో పంపించేసేయ్. నీకిచ్చిన రిస్టువాచీ, రేడియో వాటి ఖరీదులు కట్టి, జాబితాతో సహా రూపాయల్ని ఆయన పేరిట ఇన్‌షూర్ కట్టేయ్. అందుకు కావలసిన డబ్బు తీసుకో. కాని, శశిరేఖకు విడాకులివ్వటం మాత్రం నేను ఒప్పుకోను. మనం తొందరపడకూడదు

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
గోపాలపురం
తూ.గో.జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు
శాస్త్రీయ - ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము
బ్రాంచీలు: వాల్తేరు ఆర్. ఎస్.
సికింద్రాబాద్ — 3560 కింగ్సువే

నెర్వీటాల్
నరముల బలహీనతకున్నూ. రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW-3) Jullundur City**

బాబూ. ఈ లోపుగా, నీ మామగారు నీ అన్యాయ కత్యాన్ని గ్రహించి, ఆయనే మన గడపతొక్కి వచ్చి, క్షమింపమని కోరే పరిస్థితులేర్పడవచ్చు. అమాయకురాలైన శశమ్మను అనవసరంగా కష్టపెట్టిన వారమవుతాం. నా ఇంటి కోడలు కష్టాలకు గురి కాకూడదయ్యా! మన సంసారంలోని ఈ పరిస్థితుల్ని మన పక్కింటికి కూడ పొక్కనీయ గూడదు. వారంరోజులాగి, పరిస్థితుల పోకడలను గమనించి, అవసరముంటే మన లాయరును సంప్రదిద్దాం'' అంటూ బదులు చెప్పారు ఓరిమిని ప్రకటిస్తూ.

''నాన్నా. నాకిక ఉద్యోగం చేయాలనిలేదు'' అన్నాడు పార్వతీశం, తటాలున.

''నిన్నెవరు చేయమన్నారు బాబూ. బీకాం చదివిన నీకు పల్లెటూర్లో పనిపాటా లేక కాలం గడపటం లేదని నీవేగా ఉద్యోగంలో చేరావు? ఒక్కగా నొక్కడైన నిన్ను ఇల్లు విడిచి పంపడానికి మీ అమ్మా, నేనూ సుముఖత చూపామా? నీ సంపాదన చాలక నీవు కష్టపడతావేమోనని నెల నెలా నీకు పంపే డబ్బు, నిన్ను చూడకుండా ఉండలేక, తరచు, మీ దగ్గరికి రాక పోకలకయ్యే ఖర్చుల్ని ఎప్పుడైనా ప్రసక్తికి తెచ్చామా? నీ సంతోషమే మాకు పరమానందం కదా నాయనా!'' రుద్ధకంఠంతో చెప్పిన పార్వతీశం తండ్రి నయనాలు అశ్రుపూరితాలయాయ్.

''అది కాదు, నాన్నా, నేను చెప్పేది. నా అభిప్రాయం వాళ్ల కండ్లకు కనబడకుండా, తెలియనిచోట నే నుండాలని. నా ఆచూకీ మీకు కూడా తెలియనట్లుండాలి. అంచేతే, నా బాల్య స్నేహితుడు, సహపాఠి అయిన ప్రసాద్ దగ్గరికి హైదరాబాద్ వెళ్లాలని నిశ్చయించుకొన్నాను. అతను ఇటీవలే తటస్థపడి, ఎంతో ఆప్యాయంగా మాట్లాడి అతని అడ్రెస్ ఇచ్చాడు. అతని కంపెనీలో నాకు తగ్గ ఉద్యోగం వేయించకపోడు. విడాకులకు మనం కోర్టులో దాఖలు చేసే వరకు నా జాడ ఎవ్వరికీ తెలియపరచకుండా ఉండాలి.'' ప్రాధేయపూర్వకంగా కోరాడు పార్వతీశం.

''విడాకులూ, విడిపోవడాలూ— అలాంటి అపశ్రుతులు పలుకకురా. నేనిందాకే చెప్పానా— రేపే నీ ఉద్యోగానికి రాజీనామా పెట్టి, సామాను పంపి, హైదరాబాద్‌కు వెళ్లమని. పెద్దవాణ్ణి. అనుభవంతో చెబుతున్నా. నీవు హైదరాబాద్ చేరుకొనేలోగా పరిస్థితులు చక్కబడిపోవూ!'' బదులు చెప్పారు పార్వతీశం నాన్నగారు.

*    *    *    *

ఉద్యానవనానికి పెట్టిన గోడలా వీటారుగా పెరిగిన సూచీకారపుచెట్ల ఆకుల సందుల్లోంచి చంద్రుడు మెరుస్తున్నాడు. మసక మసగ్గా వెన్నెల తరుము కొస్తున్నది.

చిరు చల్లగాలిసోకి తన గత స్మృతుల భావ తరంగాల నుంచి తేరుకున్నాడు పార్వతీశం.

చుట్టూ కలయచూడగా పార్కు అప్పుడే నిర్మానుష్యమైంది. 'పబ్లిక్ గార్డెన్సు' నుంచి బయటికొచ్చి, రిక్షాలో హోటల్ చేరుకొన్నాడు పార్వతీశం. ఆకలివేస్తూ ఉండటం వల్ల హోల్ కెళ్లి, భోజనానికి కూర్చున్నాడు. 'సర్వర్' ఆకులో వడ్డించేలోగా, ప్రక్కనున్నాయన అడిగి పేపరు తీసుకొని, తిరగవేశాడు. హైదరాబాద్‌లోని ఫార్మస్యూటికల్స్ కంపెనీ వారి ప్రకటనను చూచి సంతృప్తుడయ్యాడు పార్వతీశం. ఆ ప్రకటనలో, 'అకౌంటెంట్' స్థానానికి, బీకాం ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ తమ సర్టిఫికేట్లతో ఆ మర్నాడే మౌఖిక పరీక్షకు హాజరవ్వాలని కోరబడింది.

తన దగ్గర సర్టిఫికేటు లేకపోయినా, 'ఇంటర్వ్యూ' కెళ్లి తన అదృష్టాన్ని పరీక్షింప దలచాడు పార్వతీశం.

మర్నాడు పది గంటలకు కంపెనీ ఆవరణం చేరుకొన్నాడు పార్వతీశం.

అప్పటికే దాదాపు రెండు వందల మంది అభ్యర్థులు బారులుతీరి నిల్చొని ఉన్నారు. తన వంతుకోసం 'క్యూ'లో నిలబడ్డాడు పార్వతీశం.

'ఇంటర్వ్యూ' మొదలు పెట్టిన తర్వాత, వరుసగా ఒక్కొక్కరూ లోపలికెళ్లి, అయిదారు నిమిషాలలో తిరిగి వస్తున్నారు. తమ వంతు కోసం నిలబడ్డ అభ్యర్థులు, తిరిగివచ్చిన వాళ్లను, కంపెనీ వాళ్లు ఏ యే ప్రశ్న లడుగుతున్నారని భోగట్టా చేస్తున్నారు.

లోపలికెళ్ల గానే ఠీవిగా కూర్చున్న ముసలాయనకు నమస్కారంపెట్టి, ప్రస్తుతం తను సర్టిఫికేటు తీసుకురాలేదని బయటపెట్టాడు. పార్వతీశం. ఆయన వేసిన ప్రశ్నలకు బదులుగా తను అవివాహితుణ్ణే అనేశాడు గుటుక్కున పార్వతీశం. తన కుల గోత్రాలు, తలిదండ్రుల వివరాలు చెప్పాడు. ముసలాయన పార్వతీశం 'అడ్రస్' తీసుకొని, రెండు, మూడు రోజులలో ఉద్యోగ నియామక ఉత్తర్వు పంపుతామని ప్రకటిస్తూ, చిరునవ్వుతో పార్వతీశాన్ని సాగనంపాడు.

మూడో రోజు మధ్యాహ్నం మూడు గంటలకు పార్వతీశానికి ఓ కవరు హోటల్ అడ్రసు కొచ్చింది. ఆ కవర్లో కంపెనీవాళ్లు, పార్వతీశాన్ని నెలకు రెండు వందల రూపాయల జీతంపై 'అకౌంటెంట్'గా నియమించినట్లు ఆర్డరు ఉంది.


ఈ ఉద్యోగంకోసం తనకు పెళ్లి కాలేదని అబద్ధ మాడినందుకు మనస్సులో మధనపడ్డాడు పార్వతీశం. కాని, శశిరేఖకు విడాకులిచ్చి, ఆమెతో తెగతెంపులు చేసుకోటానికి సిద్ధంగా ఉన్న తను అవివాహితుణ్ణని చెప్పటంలో తప్పులేదని సమాధాన పరచుకొని, పనిలో ప్రవేశించాడు పార్వతీశం.

కంపెనీ యజమానికి ముఖ్యమైన లెక్కల్ని స్వయంగా వివరించి చెప్పటానికో, పెద్దమొత్తాల చెక్కులపై ఆయన సంతకాల్ని పొందటానికో, యజమాని కోటేశ్వరరావు బంగళాకు, కంపెనీ కార్లో వెళ్లిరావడం దైనందిన కార్యక్రమమైంది పార్వతీశానికి. కోటేశ్వరరావు, కంపెనీ వ్యవహారాల గూర్చి మాట్లాడడమేగాక పార్వతీశం క్షేమ లాభాల్ని కనుక్కొని, మాట్లాడుతూ ఉండటం వల్ల ఆయన వద్ద పార్వతీశానికి చనువు ఎక్కువవుతూంది.

రోజులు గడుస్తున్నాయి.

కోటేశ్వరరావు కూతురు ఇందిర కలుపుకోలు తనాన్నిబట్టి పార్వతీశం ఆమెతో చనువుగా మెలగటం తప్పనిసరైంది.

ఆ రోజు ఉదయం పదిగంటలకు కోటేశ్వరరావు బంగళాకు వచ్చాడు పార్వతీశం. కోటేశ్వరరావు, ఆయన కుమారుడు వెంక



ధవళేశ్వరం ఆనకట్ట

ఫోటో—గాజుల పాండురంగారావు (బొబ్బిలి)

టేశ్వరరావు, పార్వతీశం కాఫీలు సేవించాక కంపెనీకి ముఖ్య విషయాలు చర్చించుకొన్నారు. మాటలన్నీ ముగిసిన తర్వాత ముగ్గురూ కారులో కంపెనీకి బయలుదేరారు. వాళ్ళు సంభాషణలు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగి వందున బయలుదేరేముందు కారు దగ్గరి కొచ్చింది ఇందిర.

"ఏమిటమ్మా !" ఆప్యాయంగా అడిగారు కోటేశ్వర్రావు.

"ఏమీ లేదు నాన్నా. సాయంకాలం సినిమా కార్యక్రమం మరిచిపోరుగదా !" అంది ఇందిర.

"ఆరెరే ! అన్నట్టు సాయంకాలం మీ అన్నయ్యా నేనూ విమానాశ్రయానికెళ్ళాలి. ఇండియాలోని ఫార్మస్యూటికల్ కంపెనీల తరఫున అమెరికాకు వెళ్ళే ప్రతినిధి వర్గాన్ని కలుసుకొని మాట్లాడాలి. ఇందాకా మాట్లాడుకొన్నది ఆ విషయాన్ని గురించే. కాని, నీవు సినిమాకు నిరభ్యంతరంగా వెళ్ళి రావచ్చు. పార్వతీశం నీతో వస్తాడు లేమ్మా" అంటూ పార్వతీశం కేసి చూశారు కోటేశ్వరరావు.

పార్వతీశం సరే నన్నట్లు చిరునవ్వు చిందించాడు.

ఇందిర పార్వతీశం కోసం ఎదురుచూస్తూంది.

# అసూయా-ద్వేషాలు

తను చేసుకొన్న ముస్తాబును మరోసారి చూచుకొనడానికి నిలువుటద్దం ముందు నిలబడింది ఇందిర.

స్వేచ్ఛగా ఎగిరి పడుతున్న వెంట్రుకలు, చెవులకు దంతపు జిప్సీరింగులు, సన్నటి మెడను చుట్టుకొని సన్నని గొలుసు, ఫిట్టుగా నాజూగ్గా ఉన్న బ్లౌజు, శరీరం చుట్టూ అంటీ అంటనట్లు ఉన్న సన్నటి చీర—తన ముస్తాబునూ, అందాన్నీ చూచుకొని, తనే మురిసిపోయింది ఇందిర.

పార్వతీశం మామూలు దుస్తులతో రావడం చూచి, ఇందిర ఉత్సాహం దిగజారింది.

కార్లో డ్రైవర్ పక్కసీట్లో కూర్చున్న పార్వతీశాన్ని చూచి ఇందిర తలవంచుకుంది.

సినిమాహాల్లో తన ప్రక్కసీట్లో కూర్చున్నప్పటికీ, సీటుకటువైపుగా ఒదిగి కూర్చున్న పార్వతీశాన్నిచూచి, మధురభావనలు, కాంక్షలు మోసులెత్తే ఇందిరలో చికాకు జనించింది. తల్లో తురుముకొన్న జాజిపూల దండను తీసి పారేసింది కోపంతో. ఆ స్థితిలో పార్వతీశాన్ని "బ్రూట్" అనుకోవటానికి ఆస్కారం లేకపోలేదు ఇందిర మనస్సులో.

మిద్దెమీద తోటలో మల్లెపందిరి పక్కగా కుర్చీలో కూర్చున్నారు కోటేశ్వరరావు. రోజూ సాయం సమయంలో అక్కడ కూర్చుని కూతురుతో కబుర్లాడుతూ 'టీ' త్రాగడం ఆయనకు సరదాతో కూడిన అలవాటు. ఆయనకెదురుగా కుర్చీలో ఇందిర కూర్చుని ఉంది. అప్పుడే వెంకటేశ్వరరావు వచ్చి తన చెల్లెలు ప్రక్కనే కూర్చున్నాడు. ఖాళీచేసిన 'టీ' కప్పును బల్లపై పెడుతూ, కోటేశ్వరరావు కూతురు వంక చూశాడు.

"అమ్మా ! ఇందిరా ! రేపు నీ పుట్టినరోజు పండుగకు పార్వతీశాన్ని ఆహ్వానించాను. అతను ఆనందంతో అంగీకరించాడు. రేపటివిందులో నిన్ను వివాహం చేసుకోవటం గూర్చి అతని అభిప్రాయం తెలుసుకొందా మనుకుంటున్నాను. నాకేమో పార్వతీశం సుముఖత చూపేట్టు తోస్తూంది. నీతో అతని అభిప్రాయం వెలిబుచ్చి ఉంటాడనుకొంటానమ్మా !" మునిమునినవ్వుతో ముగించారు కోటేశ్వరరావు.

"పార్వతీశం తన పనుల్ని సక్రమంగా నిర్వహిస్తూ, మనతో యజమానులనే భావంతో మెలగడం వల్ల చెల్లాయి వివాహ ప్రసక్తి అతనివద్ద తేవాలంటే మొహమాటంగా ఉంది" అందుకొన్నాడు వెంకటేశ్వరరావు.

ఇందిర మొహాన్ని పత్రిక మాటున దాచుకొంటూ, "అవునన్నయ్యా ! ఆయన నాతోనూ మనసిచ్చి మాట్లాడటం లేదు. అదోరకం మనిషిలాగున్నారు !" అంది.

"సరేలేమ్మా. రేపు పార్వతీశాన్ని అడిగి తేల్చేస్తాంగా" అన్నారు కోటేశ్వరరావు.

* * * *

దీపావళిపండుగకు అత్తవారింటికి వచ్చాడు మధుమూర్తి. పార్వతీశం ప్రసక్తి తెచ్చాడు. పార్వతీశం నాన్నగారూ వాళ్ళూ, తన వదినగారికి విడాకులివ్వడానికి పూనుకొన్నట్లు బంధువర్గంలో వార్తలు చెలరేగుతున్నాయని కట్టుకథను కల్పించి చెప్పాడు. తన సానుభూతిని ప్రకటిస్తూ, వాళ్ళు కోర్టుకు పోవడానికి ముందే వాళ్ళుచేసిన అవమానాన్ని వివరిస్తూ వదినగారి తరఫున నోటీసు ఇవ్వడం మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు పార్వతీశం. ఈ విషయంలో కావలసి వస్తే, తన ప్రాణస్నేహితునితండ్రీ, హైదరాబాదులో పేరు మోసిన లాయరూ అయిన కృష్ణమోహన్‌గారి సలహాలనుపొందటానికి తను ఏర్పాటు చేస్తానని బయట పెట్టాడు మధుమూర్తి.

పార్వతీశం మీద కోపమూ, అసహ్యమూ, గూడుకట్టుకుపోయిన వెంకట్రామయ్యకు మధుమూర్తి మాటలు శిరోధార్యాలయ్యాయి. పార్వతీశాన్ని పయోముఖ విషకుంభమనుకున్నాడు. పార్వతీశాన్ని కోర్టు కెక్కించాలన్న వాంఛ రేకెత్తింది, వెంకట్రామయ్య హృదయంలో.

వకీలుతో సంప్రదించి, పార్వతీశానికి నోటీసు ఇవ్వడానికి మంచిరోజు చూచి వెంక


## డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోసల్ ట్యూషన్ ద్వారా. హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:

INDIAN HOMOEOPATHICCOLLEGE (A.W.P.) JULLUNDUR CITY


## నారసింహ లేహ్యాం

బంగారు చేరినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.

20 తు డబ్బీ రు. 3-8-0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజీ రు.1-1-0. మా క్యాటలాగు, కాలెండరు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.




దొంగలనుండి, క్రూరమృగములనుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాలా ఉపయోగమైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది. తేలికైనది. దీని పెద్దశబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

| | | | | |
|---|---|---|---|---|
| | నెం. | 333 | 444 | 555 |
| ధర | రు. | 6 | 8 | 13 |

25 తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరు కేసు రు. 4. పోస్టేజి రు. 2. లైసెన్సు అనవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

BHARAT COMMERCIAL STORES (APW) JULLUNDUR CITY.



భువనేశ్వరాలయం

ఫోటో — ఒ. త్రినాథ్ (కటక్-1)

ట్రామయ్య, మధుమూర్తి హైదరాబాదుకు ప్రయాణమయ్యారు.

ముందర వరుసగా నాలుగుకార్లు నిలబడి ఉన్నాయ్, పెట్రోలు పోసుకోవడానికి. తన కారులోంచి దిగి, చుట్ట ముట్టించి, రోడ్ కేసి చూస్తూ నిలబడ్డారు కోటేశ్వరరావు. ఎదురుగా హోటల్ దగ్గర నిల్చున్న వెంకట్రామయ్య అతని దృష్టిలో పడ్డారు. గబగబా వెళ్ళి వెంకట్రామయ్యను పలుకరించారు కోటేశ్వరరావు.

"ఏమోయ్. ఒకనాడు మనమిద్దరం ప్రాణ మిత్రులుగా మెలిగాం. తర్వాత ఎవరి దోవ వారిదయింది. మళ్ళీ కలుసుకోవడం ఇప్పుడు. ఏం, కులాసాయేనా ? నీకెంతమంది మనుమళ్ళు, మనుమరాళ్ళు ? పొలాలు బాగా పండుతున్నాయా? హైదరాబాదుకు నీవెందుకొచ్చినట్లు ?" ప్రశ్నలతో ముంచెత్తారు కోటేశ్వరరావు.

"అంతా చెబుతాగాని, కోటీ ! నీ వ్యాపార మెలా సాగుతూంది ? వెంకటేశం బాగున్నాడా? నీకో కూతురనుకుంటా. పెళ్ళయిందా అమ్మాయికి ?" బదులుగా ప్రశ్నల పరంపర కురిపించాడు వెంకట్రామయ్య.

కోటేశ్వరరావు వాచీ చూచుకున్నారు.

"మా అమ్మాయికి ఈ వేళ పుట్టినరోజు. మా అమ్మాయి చీరె ఒకటి తెమ్మంటే దుకాణానికి వెళ్ళాను. అక్కడ ఆ డిజైనులో ఉన్న ఒకే ఒక చీరెను ఉదయమే ఎవరో కొనుక్కెళ్ళారట ! వెంకట్ ! రారా ఇంటికెళ్దాం" అన్నారు కోటేశ్వరరావు.

"నీ తొందర తెలిసిందేగా? ఉండు మరి. స్నేహితుని దగ్గరకెళ్ళి, నాలుగు గంటలకల్లా వస్తానన్న మా అల్లుడు ఇంతవరకు తిరిగి రాలేదు. అతను రాగానే పోదాం" అన్నారు వెంకట్రామయ్య.

"ఇప్పటికే టయిం అయిందిరా. ఓ కాగితం ముక్కమీద మా ఇంటి అడ్రసు వ్రాసి హోటల్ బోయ్ కిద్దాం పద. మీ అల్లుడు రాగానే అతన్ని 'టాక్సీ'లో వెంటనే అక్కడికి రావలసిందని చెప్పమని చెబుతా" మంటూ కోటేశ్వరరావూ, వెంకట్రామయ్యా హోటల్ కెళ్ళారు.

తిరిగివచ్చి ఇద్దరూ కారెక్కారు.

"వెంకట్రామయ్యా ! అన్ని సంగతులూ మనం తర్వాత తీరిగ్గా మాట్లాడుకొందాము గాని, నీవిప్పుడు నాకో చిన్నసహాయం చేసి పెట్టాలోయ్ ! మాకంపెనీలో పనిచేసే అకౌంటెంటుకు మా అమ్మాయి నివ్వాలని ఉద్దేశ్యం. అమ్మాయికి కూడా అతన్ని చేసుకోవాలనే అభిప్రాయంగా ఉంది. పార్టీకిప్పుడు తనూ వస్తాడు. మా అభిప్రాయాన్ని అతనికి తెలియజేసి, నీవు మధ్యవర్తిగా వర్తించాలి. తర్వాత అతని తలిదండ్రుల దగ్గరి కెళ్ళదాం" అన్నారు కోటేశ్వరరావు.

"అలాగే నీమాట కడ్డేమిటి కోటీ !"

సోఫాపై పడుకొని అప్పుడేవచ్చిన వార పత్రికను చదువుకొంటుంది ఇందిర.

గదిలోకి హఠాత్తుగా ప్రవేశించిన పార్వతీశాన్ని,అతనిచేతిలోనిపొట్లాన్ని దీర్ఘంగాచూస్తూ నిలబడిపోయింది ఇందిర.

చక్కటి దుస్తులు ధరించి మన్మధునిలా కనబడిన పార్వతీశాన్ని చూచి జారిపోతున్న పైటను పైకి లాక్కుంది ఇందిర.

"మిస్టర్ పార్వతీశం ! మిమ్మల్ని అపార్థం చేసుకొన్నందుకు మన్నించండి. నా మీద మీ కెంత ప్రేమో, అభిమానమో, తెలుపడానికి నాకు నచ్చిన డిజైనులో ప్రేమకానుకగా కొనితెచ్చిన మీచేతిలోని ఆ ప్లాస్టిక్ సంచిలో కనబడే సిల్కు చీర తార్కాణం" అంది ఇందిర.

"మీరక్కడే పొరపాటు పడ్డారు....."

ఇందిర గది ప్రక్కగా వెళ్ళుతున్నాడు వెంకటేశ్వరరావు. గదిలోంచి పెద్దగా మాటలు వినపడటంతో అప్రయత్నంగా ఆగిపోయాడు.

".....ఉద్యోగమిచ్చి, మభ్యపెట్టి, నల్లో వేసుకుంటారని నాకు తెలిసి ఉంటే పెళ్ళయిందనే చెప్పేవాణ్ణి. పరిస్థితుల ప్రోద్బలం వల్ల నేను అబద్ధం చెప్పాల్సిన అవసరం కలిగింది. మీరిచ్చిన మూడు నెలల జీతాన్ని మీకిచ్చి, వెళ్ళిపోయేందుకు సిద్ధంగా ఉన్నాను. నిన్ను నేనెప్పటికీ సోదరిగా భావిస్తాను" ఉద్వేగంతో అంటూ బయటికొచ్చేశాడు పార్వతీశం.

గబగబా వెళ్ళే పార్వతీశానికి కనపడకుండా తలుపుచాటున నక్కాడు వెంకటేశ్వరరావు.

అప్పుడే కారుదిగి, హాల్లోకొచ్చిన కోటేశ్వరరావు ఎదురైన పార్వతీశాన్ని, వెంకట్రామయ్యకు చూపెడుతూ "మా ఎకౌంటెంటు ఈయనే" అన్నారు.

పార్వతీశాన్ని సూటిగా చూచిన వెంకట్రామయ్య కండ్లలో చెంద్ర నిప్పులు చెరిగాయ్. అతని ఆవేశం అధిగమించింది. తాను ఏమిచేయబోతున్నదీ సరిగా అర్థం చేసికొనే స్థితిలో లేరు. వెంకట్రామయ్య తటాలున అక్కడ ఉన్న కుర్చీని అందుకొని పార్వతీశం తలపై బలంగా మోదాడు. పార్వతీశం గట్టిగా కేకవేసి క్రిందపడిపోయాడు.

ఈ హఠాత్సంఘటనకు కోటేశ్వరరావుకు, అక్కడికొచ్చిన ఇందిరకు, వెంకటేశ్వరరావుకు ఆశ్చర్యం, భయం కలిగాయి.

రక్తం స్రవిస్తున్న భాగానికి తన చీరె కొంగును మడిచిపెట్టి గట్టిగా పార్వతీశం ఫాలభాగాన్ని నొక్కిపట్టుకొంది ఇందిర. డాక్టర్ కోసం ఫోను చేశాడు వెంకటేశ్వరరావు.

వెంకట్రామయ్య వంక విభ్రమ్మడై చూస్తున్నారు కోటేశ్వరరావు.

పార్వతీశం మూలుగు వెంకట్రామయ్య హృదయంలో ఒక వింత ప్రవర్తనను కలుగజేసింది. ఒక్క నిమిషంలో ఆ ఆవేశం, కోపం మటుమాయ మయ్యాయి. కాలు ముందుకు సాగలేదు. భయంగా వెనుదిరిగి చూశాడు. మధుమూర్తి అక్కడికి రావడం గమనించాడు.

మధుమూర్తి అక్కడి సంఘటనను చూచి నిర్ఘాంతపోయాడు. తను రగుల్కొల్పిన ద్వేషం వెంకట్రామయ్యలో తారస్థాయినందుకొని, అతనుచేసిన అఘాయిత్యమేనని క్షణంలో తెలుసుకొన్నాడు.

మూర్తిలో స్వైర ప్రవృత్తి క్షణంలో మాసిపోయి, పార్వతీశం ఎడల సానుభూతి ప్రభవించింది. తనలోని పగకు, పార్వతీశం నిజాయితీకి మధ్య సంఘర్షణ చెలరేగింది. తత్ఫలితంగా మధుమూర్తిలో పశ్చాత్తాపం కలిగింది.

మామగారికేసి చూస్తూ "నేను ద్రోహిని. ఈ రగడకంతకూ మూలకారకుణ్ణి నేను. పెళ్ళప్పుడు, నాజేబులో వందరూపాయలనోటు పైకి కనబడుతూ ఉండటం చూచి, మా నాన్నగారు ఆనోటును తీసుకొని, తిరిగి ఇస్తామనుకొని ప్రయాణపు తొందరలో మరిచిపోయారు. ఆసంగతి మర్నాడే ఉత్తరం వ్రాశారు. మీరే కవర్ని నాకందజేశారు. కాని, ముందు రోజున జరిగిన సంఘటన మనసు రించి నిజాన్ని దాచాను. పార్వతీశం పై మీకు ద్వేషం రగుల్కొల్పాను" రుద్ధమైన కంఠంతో అన్నాడు మధుమూర్తి.

మధుమూర్తి అనూయకు, వెంకట్రామయ్య ద్వేషానికి బలిఅయిన పార్వతీశం అమాయకత్వం బయట పడింది.

* * * *

ఇందిర పెళ్ళిపందిట్లో పార్వతీశమూ, శశిరేఖా పెళ్ళిపెద్దలై హడావుడిగా తిరుగుతున్నారు.

పార్వతీశం ఇప్పుడు అదే ఫార్మస్యూటికల్ కంపెనీలో మానేజరు. ★